AP 4PG 15 02 2025 SATURDAY qxp_Layout 1 14-02-2025 10:24 PM Page 2



## యాడికిలో ఘనంగా జరిగిన అక్కదేవతల గ్రామోత్సవం



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు నందు ఉన్న అక్కదేవతల గ్రామోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వేకువజాముననే అమ్మవారికి పురోహితులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఏర్పాటు చేసి 25 కలిశాలతో భక్తులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి భక్తి పాటలను పాడుకుంటూ మండల కేంద్రంలోని పురవీధుల గుండా గ్రామోత్సవాన్ని నిర్వహించారు. దాదాపుగా ఎనిమిది వందల మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఆలయ కమిటీ వారు నిర్వహించారు. యాడికి సీఐ ఎం ఈరన్న తన సిబ్బందితో గ్రామోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు

## బాలల ఆధార్ నమోదును పరిశీలించిన సిడిపిఓ అధికారి



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని మూడవ సచివాలయములో సిడిపిఓ అధికారి సాజిదా బేగం శుక్రవారం బాల ఆధార్ నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బాల ఆధార్ అప్డేషన్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, పుట్టిన తేదీ దృవపత్రంలో ఇంటి నెంబర్ లేకపోయినా, ఇంటి పేరు లేకపోయినా, ఆధార్ సెంటర్ కు తండ్రి రాకపోయినా, పుట్టిన తేదీ సర్టిఫికెట్ తెచ్చుకోకపోయినా ఆధార్ తీయడం కుదరదని తెలిపారు, అనంతరం యాడికి ఒకటవ మరియు మూడవ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి ఈ కే వై సీ చేసేటప్పుడు ఎదురయ్యే సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## మాదన వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న పలువురు ప్రముఖులు



యాడికి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రానికి చెందిన మాదన నాగేశ్వరి పుల్లయ్య దంపతుల కూతురు లక్ష్మి, లోకేశ్వర్ ల వివాహం మండల కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకలకు విశ్రాంత ఉపాధ్యాయురాలు కుండా చౌడమ్మ, విశాలాక్షి సేవా సంస్థ అధ్యక్షుడు గుండా నారాయణస్వామి, శ్రీరామ గ్రూప్స్ అధినేత కుమ్మెత రామిరెడ్డి, శ్రీ మార్కండేయ స్వామి ఆలయ వైస్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు పామిశెట్టి బాలయ్య, చింతా ఓబుల కొండయ్య, లింగం చంద్రశేఖర్, దాసరి కృష్ణ, చారు గుండ్ల చెన్నప్ప, చింతా వెంకటయ్య, తనికంటి నరేంద్రనాథ్, శ్రీరామ పట్టు వస్త్రాలయం ప్రోప్రైటర్ ఎం శివప్రసాద్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు

## నిట్టూరు నిలయం సరస్వతి విద్యా మందిరం నూతన భవన నిర్మాణానికి దాతల సాయం..



పామిడి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

పామిడి పట్టణంలోని నిట్టూరు నిలయం సరస్వతి విద్యా మందిరం నూతన భవన నిర్మాణానికి దాతలు సాయం చేయడం జరిగింది. విద్యభారతి ఆధ్వర్యంలో నడుస్తున్న పామిడి పట్టణంలోని తలంబ్రాల కట్ట వీధి లోని నిట్టురు నిలయం సరస్వతి విద్యమందిరం నూతన భవన నిర్మాణం కోసం ఒక్కొక్కరు 2.50 లక్షలు ప్రకటించిన కె. సాయి ప్రకాష్, కె. విశ్వనాథ్ లను ఆ పాఠశాల కమిటీ వారు సత్కరించారు. అనంతరం దాతలు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు బోధించే సంస్థ గా ఉన్న ఈ పాఠశాల కు తాము విరాళలను అందించడం ఆనందంగా ఉందని దాతలు ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బొల్లు శ్రీనివాస రెడ్డి, రాజేంద్ర ప్రసాద్, బసవ రాజు, చంద్రశేఖర్, అమర్నాథ్, తులసి బాయి పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ కూర్పుపై మంత్రి పయ్యావుల చర్చ



ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

వచ్చే అసెంబ్లీ సమావేశాలలో 2025-26 బడ్జెట్ ను ప్రవేశపెడుతున్న సందర్భంగా.. గత 5రోజుల నుండి బడ్జెట్ పై పయ్యావుల కేశవ్ ఆయాశాఖ మంత్రులతో, అధికారులతో చర్చిస్తున్న విషయం తెలిసినదే.

హెూం మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత , అధికారులు తో పయ్యావుల కేశవ్ సమావేశం అయి నిధులు కేటాయింపులపై విస్తృత మంతనాలు జరిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అదుపు తప్పి బావిలో పడ్డ కారు..ఓ వ్యక్తి మృతి..మరొకరికి గాయాలు
## వ్యక్తి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బంది

శింగనమల, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ మరియు నడిమిదొడ్డి సమీపంలో కారు అదుపుతప్పి బావిలో పడటంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలైనట్లు సీఐ కౌలుట్లయ్య తెలియజేశారు.సీఐ తెలిపిన వివరాల మేరకు తాడిపత్రి నుండి నార్పల వైపు వెళుతున్న కారు ఆవు అడ్డు రావడంతో ఆవును తప్పించబోయి నడిమి దొడ్డి గ్రామ సమీపంలో రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడిపోవడంతో కారులో ప్రయాణం చేస్తున్న అనంతపురం నగరంనకు చెందిన షాబుద్దీన్ (40)మృతి చెందగా, ఇర్ఫాన్ తీవ్రంగా గాయపడ్డాడు.ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ శాఖ సిబ్బంది స్పందించి కారును బయటకు తీసి వ్యక్తి ప్రాణాలను రక్షించడం జరిగింది.మృతులు అనంతపురం గుల్జార్ పేటకు చెందిన వారిగా



గుర్తించినట్లు తెలియజేశారు.కారులో ప్రయాణిస్తున్న వారు ఇద్దరు కూడా జియో కంపెనీలో పనిచేస్తున్నట్లు తెలియజేశారు.సంఘటన స్థలానికి శింగనమల, నార్పల పోలీసులు,ఫైర్ స్టేషన్ సిబ్బంది,స్థానికుల సహాయంతో బావిలో పడ్డ కారును బయటికి తీశారు.సంఘటన స్థలాన్ని శింగనమల ఎస్సై విజయ్ కుమార్,నార్పల ఎస్సై సాగర్ పోలీస్ సిబ్బంది పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

శింగనమల, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

గార్లదిన్నె మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ ఆవరణంలో జరిగిన రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవు జిల్లా కలెక్టర్ శ్రీ వినోద్ కుమార్ , రాష్ట్ర ఆరోగ్య %ఒ% కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్ గార్లతో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని విద్యార్థులకు కంటి అద్దాలు అందజేశారు.



అలాగే నియోజకవర్గంలోని ఆసుపత్రుల అవసరాలు మరియు ఇతర వైద్య సంబంధిత సౌకర్యాల గురించి మంత్రి సత్యకుమార్ గారిని నిధులు కోరగా సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.మాట్లాడుతూ భావిభారత పౌరుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ఎంత పెద్ద పీట వేస్తుందో చెప్పేందుకు ఈ కార్యక్రమం నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా 2020 నాటికి అంధత్వం రేటును 0.3%కి తగ్గిందన్నారు.ఈ మహెూన్నత పథకం ద్వారా కంటి సంబంధిత చికిత్సలు మెరుగుపడి, మిలియన్ల మంది ప్రజలు అంధత్వం నుంచి బయటపడ్డారు.నేత్ర దానంతో పాటు అవయవ మార్పిడి ప్రోత్సాహంతో దాతల సంఖ్య పెరిగిందన్నారు.ప్రతీ ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలి.వైసిపి చేతగాని పాలనలో అంబులెన్సులు అందుబాటులో లేక శవాలను బైక్స్ పై తరలించిన ఎన్నో సంఘటనలను చూశాము. కానీ మనందరి మంచి ప్రభుత్వంలో అలాంటి దుర్ఘటనలకు తావు లేకుండా చంద్రబాబు పటిష్ట చర్యలు చేపట్టారు.సమర్థవంతంగా అంబులెన్స్ సేవలు అందేలా చూసుకుంటున్నారని తెలిపారు.వైద్య రంగానికి పెద్ద పీట వేస్తూ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు

## పేదలకు గ్రామాలలో 3 సెంట్లు పట్టణప్రాంతాల్లో 2 సెంట్లు స్థలాలు ఇవ్వాలి,పక్కాగృహాలు ప్రభుత్వమే నిర్మించాలి

శింగనమల, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

ఏపీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు పేదలకు ఇంటి స్థలాలు పక్కా గృహాలుప్రభుత్వము ద్వారా మంజూరు చేయాలని సిపిఐ జిల్లాకార్యవర్గసభ్యులు డి చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో సింగనమల మండలం పి.జలాలుపురముగ్రామములో అర్జీల కార్యక్రమములోపాల్గొనడం జరిగింది.ఈ సంధర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు డి.చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ, గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటినిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదులేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేకఇబ్బందులు ఎదుర్కోంటున్నారు ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ



నిర్మాణానికి 5 లక్షలురూపాయలు కంకర ,సిమెంట్ ,ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాం.పాల్గొన్నవారు,రైతుసంఘము నీయోజకవర్గ అద్యక్షులుమధుయాదవ్ చేనేత కార్మిక సంఘం మండల కార్యదర్శి చేనేత మధు,బూసప్ప,మంచాలనాగన్న,అంజినేయులుఆదిలక్ష్మి, తిరుపాలమ్మ,అమరావతీ,అశ్విని,కూమారి,నాగమ్మ,గంగాభవాని,భాగ్యమ్మ, వీరనాగప్ప తదితరులుపాల్గోనడమైనది.

## నేడే బూదిగుమ్మ శ్రీ సంజీవరాయ స్వామి రథోత్సవం

బెలుగుప్ప, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

బెలుగుప్ప మండలం రామసాగరం గ్రామ సమీపాన పెన్నానది ఒడ్డున వలసినటువంటి ప్రసిద్ధిగాంచిన పురాతన, పుణ్యక్షేత్రం, అందరికంటే దొడ్డవాడు గా వెలుగొందుతూ భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా వెలసినటువంటి బుదిగుమ్మ శ్రీ శ్రీ ఆంజనేయ-స్వామి, (సంజీవరాయ స్వామి) రథోత్సవం శనివారం15-2-2025 తేదీన సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం సన్నిధిలో రథోత్సవాన్ని వివిధ పూజ పుష్పాలతో అలంకరించి పండితులు, బ్రాహ్మణు, పురోహితులు వేదమంత్రాలతో రథోత్సవానికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం రథాన్ని పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని పెద్ద ఎత్తున భక్తజన సందోహంతో తాడిపత్రి వందన కళా బృందంచే భక్తి గీతాలతో కళ నృత్యాలతో భక్తులు రథాన్ని లాగనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి అక్కిరెడ్డి తెలియజేశారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బెలుగుప్ప పోలీస్ స్టేషన్ ఎస్సై గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే స్వామివారిని దర్శించుకోవడానికి అనంత, శ్రీ సత్య సాయి జిల్లా నుండే కాకుండా పొరుగు రాష్ట్రమైన



కర్ణాటక నుండి పెద్ద ఎత్తున భక్తాదులు తరలివస్తున్న సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం, అంతరాయం, కలగకుండా ( త్రాగునీరు విద్యుత్, అన్నదానం,) లాంటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎండోమెంట్ అధికారి అక్కిరెడ్డి తెలియజేశారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా రథాన్ని లాగుతూ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్య నిర్వహణ అధికారి అక్కిరెడ్డి, మరియు గ్రామ పెద్దలు, ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర్ స్వామి, మరియు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం
## ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ





శింగనమల, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

శింగనమల మండలంలోని బండమీదపల్లి గ్రామానికి దగ్గర వ్ సంబంధించిన తాడిపత్రి కి వెళ్లే 6 లైన్ల రోడ్డు పనులు జరుగుతున్న సమయంలో నీటి సరఫరా పైప్ లైన్ దెబ్బతింది. పైప్ లైన్ డామేజ్ వలన నీటి సరఫరా లేక నీటి ఎద్దడి ఏర్పడింది.

ఇటీవల గ్రామస్తులు నీటి కోసం ఆందోళన చేశారు. ఈ విషయం తెలుసుకున్న నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధికారులను గ్రామానికి పంపి, నీటి సరఫరా పైప్ లైన్ మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేసేందుకు, అలాగే తాత్కాలికంగా నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాకుండా గ్రామంలోని ఇతర సమస్యలు కూడా పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు.

## జేబీఎన్ న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్



శింగనమల, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లో సింగనమల మండల కేంద్రంలో

అనంత ప్రభ జేబీఎన్ న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన సింగనమల ఎంపీడీవో భాస్కర్ రాయల్ సింగనమల మండల కేంద్రంలో ఎంపీడీవో భాస్కర్ రాయల్ , జేబీఎన్ న్యూస్,అనంతప్రభ క్యాలెండర్ను ఎంపీడీవో భాస్కర్ రాయల్ .చేతుల మీదుగా క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది..

## అంగరంగ వైభవంగా గురు సిద్దవదూతల స్వామి రథోత్సవ.

ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)



ఉరవకొండ మండలం వెలుగొండ గ్రామంలో వెలిసిన గురు సిద్దవదూతల స్వామి రథోత్సవం శుక్రవారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా జిల్లా నలుమూలల నుంచే కాక కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు తరలివచ్చి పూజలు, అభిషేకాలు చేయించుకొని మొక్కుబడును చెల్లించుకున్నారు. మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. గురు, శుక్రవారం గ్రామంలో భక్తులతో కిటకిటలాడింది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు గట్టి బందో బస్తు ఏర్పాటు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం..



పామిడి, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి గత కొన్ని నెలలుగా అనారోగ్య కారణాలవల్ల నియోజకవర్గానికి దూరంగా ఉండటం జరిగింది. ఆరోగ్యం మెరుగు పడటంతో శుక్రవారం రోజున గుంతకల్లు పట్టణంలోని తన స్వస్థలానికి చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి శ్రేణులు గుత్తి పట్టణ శివారు లోని బాట సుంకలమ్మ వద్ద గుంతకల్లు మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డికి వైయస్సార్సీపి జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి, గుత్తి మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గుత్తి పట్టణ అధ్యక్షుడు మధుసూదనారెడ్డి, పామిడి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ నగూరు ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కాన్వాయలతో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తల తో ఘన స్వాగతం పలికారు. అనంతరం గుంతకల్లు మాజీ శాసనసభ్యులు వై వెంకట్రామిరెడ్డి బాట సుంకలమ్మ అమ్మవారిని దర్శించుకుని, గుంతకల్లు నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. గుంతకల్లు గుత్తి పామిడి పట్టణానికి చెందినటువంటి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జై జగన్, జై వైవిఆర్ అంటూ నినాదాలు చేశారు. బాణాసంచా కాలుస్తూ వైఎస్ఆర్సిపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పామిడి మండలానికి చెందినటువంటి వైయస్సార్సీపీ జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, మండల కన్వీనర్ నగూరు ఈశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు రామచంద్ర, యూత్ లీడర్ చుక్కల సూరి, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు, పుల్లా సురేంద్ర, నగేష్, తుల్లా, ఓబులేసు, మరియు మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

AP 4PG 15 02 2025 SATURDAY qxp_Layout 1 14-02-2025 10:24 PM Page 3



## శివ భక్తులు ఇరుముడితో శ్రీశైలానికి.. ఘనంగా రాగులపాడులో ఇరుముడి కార్యక్రమం...



ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

వజ్రకరూరు మండలం రాగులపాడు గ్రామంలో శివాలయంలో శుక్రవారం ఉదయం ఘనంగా శివ స్వాములు ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు.. తొలత శివ భక్తులు వినాయకుని పూజచేశారు అనంతరం శివుడికి ఆకుపూజా, అభిషేకంచేశారు శివమాల ధారులు ఇరుముడులు ధరించారు. శివస్వాములు భీమేష్, కార్తీక్, మోహన్, గంగాధర్, ఎర్రిస్వామి, తిమారెడ్డి, వెంకటన్న, లోకేష్, హనుమంతు, శివలింగం, శివలింగయ్య, గ్రామ ప్రజలు పూజారులు తదితరులు పాల్గొన్నారు. ఇరుముడులు ధరించి ఓం నమః, శివాయ నమః అంటూ భక్తి ప్రపత్తులతో శ్రీశైలానికి బయలుదేరాయి.

## కౌలు రైతుల సంఘం సమావేశం



ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

కౌలు రైతు సంఘం మోపిడి గ్రామంలో లాల్ స్వామి కట్ట దగ్గర బీసీ కాలనీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా నుండి కౌలు రైతు సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి, జిల్లా నాయకులు వెంకటేశులు ,స్థానిక నాయకులు బి రవి, బి మురళి, వి వీరాంజనే-యులు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడు బి సుంకన్న, కార్యదర్శి బి ఇరుపన్న, సహాయ కార్యదర్శి బి ఎర్రమ్మ, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సుధాకర, ఓబులేసు, కమిటీ సభ్యులు ఆస్వర్థమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నడిసొచ్చిన దైవం నాగ సాధువు -అఘోర ఆశీస్సులు పొందిన బాలరాజు దంపతులు.





ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

వెదకబోయిన తీగ తీగఆదంపతులకు దొరికినట్లయింది. ఎంతోకాలంగా త్రివేణి సంగమ స్నానం ఆచరించాలన్న ఆ దంపతుల కోరిక దాదాపు నెరవేరినట్లు అయింది పవిత్ర కుంభమేళాకు వెళ్లాలని ఆ దంపతులు ఆశించారు

అనుకోకుండా ఆ దంపతులకు నడుస్తున్న దైవం నాగ సాధువు ప్రత్యక్షమై మొత్తం కుటుంబాన్ని దీవెనలతో ముంచెత్తారు. దీంతో ఆ దంపతుల ఆనందం పట్టలేకపోయారు. వివరాల్లోకి వెళితే . మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన విలేఖరి బాలరాజు, చాముండి దంపతులు అఘోర నాగ సాధువు ఆశీస్సులు పొందారు. విధి నిర్వహణలో భాగంగా బాలరాజు ఉరవకొండకు ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈ క్రమంలో రామేశ్వరం నుండి హరిద్వార్ 42వ జాతీయ రహదారి కారులో వెళ్తున్న అఘోరి నాగ సాధువు బాలరాజును చూసి ద్విచక్ర వాహనాన్ని ఆపాలన్నారు. వెంటనే ద్విచక్ర వాహనాన్ని బాలరాజు ఆపారు. బాలరాజును ఆప్యాయత అనురాగాలతో నాగ సాధువు పలకరించారు. వెంటనే చితా బస్వాన్ని అతని నుదుటిపై రాసి దీవెనలతో ముంచెత్తారు. కారులో ఉంటూ దీవించడమే కాకుండా, కారు దిగివచ్చి నాగ సాధువు దీవించారు. అంతటితో ఆ సాధువు ఆగలేదు. బాలరాజు ఆతిథ్యాన్ని స్వీకరిస్తానని సాధువు కోరారు. వెంటనే బాలరాజు మహా ప్రసాదంగా భావించి ఇంటికి ఆహ్వానించారు. బాలరాజు భార్య చాముండికి ఫోనులో కబురు చేశారు. ఇంటికి వెళ్లిన నాగ సాధువుకు భార్యాభర్తలు బాలరాజు చాముండి పాదాలు కడిగి నమస్కరించారు. ఇదే క్రమంలో సాధువుకు ఆ దంపతులు పాలు పండ్లు అందజేశారు. పాలు సేవించిన నాగ సాధువు ఆ దంపతులను, వారిద్దరి పిల్లలను దీవెనలతో ముంచెత్తారు.

కుంభమేళా కార్యక్రమాన్ని ముగించి కొచ్చిన నాగ సాధువు రామేశ్వరం నుంచి హరిద్వార్ కు కారులో బయలుదేరారు.

భక్తి భావనలు, ఆధ్యాత్మిక తత్వానికి మారుపేరు బాలరాజు దంపతులు. నడిసొచ్చిన దైవం నాగ సాధువు దర్శనం, ఆతిథ్యం తమకు పట్టరాని ఆనందాన్ని ఇచ్చినట్లు బాలరాజు తెలిపారు. ఎంతోకాలంగా పవిత్ర త్రివేణి నదుల స్నానం ఆచరించాలన్న దంపతుల కోరిక సాధువు దర్శనంతో నెరవేరిందని ఆనందోత్సవాలు వెల్లడించారు.

## లింగవివక్ష నిర్మూలన పై అవగాహన కార్యక్రమం



ఉరవకొండ, ఫిబ్రవరి 14 (అనంత ప్రభ)

లింగవివక్ష నిర్మూలన, పి సి పిఎన్డిటి చట్టం భేటి పడావో-భేటి పడావో కార్యక్రమాల గురించి శుక్రవారం రాకెట్ల గ్రామ ప్రజలకు హెల్త్ ఎడ్యుటర్ ఎస్ ఎం డి. షఫీ మరియు హెల్త్ సూపర్వైజర్ శేఖర్ అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా ఎస్ ఎం డి. షఫీ మాట్లాడుతూ లింగవివక్ష సరికాదని ఆడా మగా పిల్లలిద్దరూ సమానమని వివరించారు. వివక్ష కుటుంబం నుండే మొదలై సమాజానికి వ్యాప్తి చెందుతున్నదని కావున మార్పు కుటుంభం లో మొదలు కావాలని పిలుపునిచ్చారు. కొంతమంది తల్లిదండ్రులు మగపిల్లల మీద మోజుతో గర్భస్థ లింగనిర్ధారణ పరీక్షలు చేయించి కడుపున ఉన్నది ఆడపిల్ల అయితే భృణ హత్యకు పాల్పడుతున్నారని ఇలా చేయడం చట్టరీత్యా నేరమని అందుకు 10 వేల జరిమానా మరియు జైలు శిక్ష తప్పవని తెలిపారు.

అలాగే కొంతమంది తమ పిల్లలకు పెళ్లీడు రాకముందే బాల్యవివాహాలు చేస్తున్నారని చట్టరీత్యా ఇది కూడా నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్ ఏఎన్ఎం పద్మావతి హెల్త్ అసిస్టెంట్ ముకుందర్ ఆశాలు పాల్గొన్నారు.










## కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. ఈ పోషకాలు చాలా ముఖ్యం..!



కళ్లు ఆరోగ్యంగా ఉంటేనే మనం ప్రపంచాన్ని చూడగలుగుతాం. అందుకు కళ్లను రక్షించుకోవడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు. కళ్లు ఆరోగ్యంగా ఉండటానికి, విటమిన్ ఏ మాత్రం సరిపోతుందని చాలా మంది అనుకుంటారు. కానీ కళ్లు హెల్తీగా ఉండటానికి మరికొన్ని మిటమిన్లు కూడా అవసరం. ఆ విటమిన్లు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

విటమిన్ ఏ..

విటమిన్ ఏ కంటిచూపునకు తోడ్పడుతుంది. విటమిన్ ఏ రెటీనాలో వర్ణద్రవ్యాల్ని ఏర్పరచడానికి సహాయపడుతుంది. మొక్కల్లో విటమిన్ ఎ బీటా కెరోటిన్ రూపంలో ఉంటుంది. ఆకుకూరల్ని ఆహారంగా తీసుకున్నప్పుడు బీటా కెరోటిన్ శరీరంలోని పేగుల్లో విటమిన్ %ూ%గా మార-ుతుంది. రోజువారీ తీసుకునే ఆహారంలో విటమిన్ %ూ% 750 మి.గ్రాముల పరిమాణంలా ఉండాలి. బొప్పాయి, క్యారెట్, ఆకుకూరలు, గుడ్లు, చేపనూనె, పాలు, పసుపు పచ్చని ఫలాలు (గుమ్మడి పండు, జామ పండు), వెన్న, టమాటాలో విటమిన్ ఏ పుష్కలంగా ఉంటుంది. ఇవి మీ డైట్‌లో చేర్చుకుంటే.. మీ కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

విటమిన్ ఇ..

విటమిన్ ఇ ఆల్ఫా టోకోఫెరోల్ మాలిక్యులర్ స్ట్రెక్చర్‌లో ఉంటుంది. విటమిన్ ఇ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది, కళ్ల ప్రొటీన్ నిర్మాణాన్ని రక్షించడానికి సహాయపడుతుంది. విటమిన్ ఇ పొందడానికి బాదం, పొద్దుతిరుగుడు, వేరుశనగలు, సోయాబీన్స్ మీ డైట్‌లో ఎక్కువగా తీసుకోండి.

విటమిన్ సీ..

కంటి ఆరోగ్యంలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ సీ.. కళ్లను యు వి కిరణాల నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి శరీరంలోని ఆక్సీకరణ నష్టాన్ని తగ్గిస్తుంది. ఈ ఆక్సీకరణ ఒత్తిడి కారణంగా.. వయస్సు పెరిగే కొద్దీ, కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మీ కళ్లను రక్షించుకోవడానికి సిట్రస్ కమల, బ్రోకలీ, బ్లాక్ బెర్రీలు, ద్రాక్షపండు, జామపండు, యాపిల్ వంటి పండ్లు తీసుకోండి.

## పాదాలు నల్లగా మారాయా..? ఈ టిప్స్ ఫాలో అయితే తెల్లగా నిగనిగ మెరుస్తాయి..!

అమ్మాయిలు ముఖం, చేతులు, మెడ సౌందర్యం కోసం తీసుకునేంత కేర్ పాదల విషయంలో తీసుకోరు. అందుకే చాలామంది పాదాలు నల్లగా, నిర్జీవంగా మారతాయి. అసలే వేసవికాలం.. ఎండకు డైరెక్ట్‌గా ఎక్స్‌ఫోజ్ అయ్యే భాగాలలో.. పాదాలు కూడా ఒకటి. సమ్మర్‌లో ఇంకా ఎక్కువగా టాన్ పేరుకుపోయి.. నల్లగా మారతాయి. పాదాల టాన్ తొలగి ప్రకాశవంతంగా మెరవాలంటే.. కొన్ని న్యాచురల్ టిప్స్ సహాయపడతాయి.

శనగపిండి, పెరుగు..

పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ సున్నితమైన ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. దీనిలో ట్యాన్‌ను తొలగించే గుణాలు కూడా ఉన్నాయి. శెనగపిండిలోని పోషకాలు చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్, వ్యర్థాలను తొలగిస్తాయి. మీరు టాన్ ప్యాక్ తయారు చేసుకోవడానికి 1 టేబుల్ స్పూన్ శనగపిండి, 3 టేబుల్ స్పూన్ల పెరుగు తీసుకుని పేస్ట్‌లా తయారు చేయండి. మీ పాదాలపై ఈ ప్యాక్ అప్లై చేసి.. 30 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత మీ చేతితో సున్నితంగా స్క్రబ్ చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఆ తర్వాతా మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. కాళ్లపై టాన్ తొలగి ప్రకాశవంతంగా మారతాయి.

బంగాళదుంప, నిమ్మరసం..

బ్లాక్‌హెడ్స్, నల్లటి మచ్చలకు చికిత్స చేయడంలో బంగాళదుంప ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. బంగాళదుంపలో కాటెకోలేస్ అనే ఎంజైమ్ ఉంటుంది ఇది నల్లమచ్చలను దూరం చేస్తుంది. ఇది నల్లగా మారిన పాదాలకు చక్కని ఛాయను అందిస్తుంది. నిమ్మరసంలో విటమిన్ సి అధికంగా ఉంటుంది.. నిస్తేజంగా, నల్లగా మారిన పాదాల డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడానికి న్యాచురల్ అస్ట్రింజెంట్‌గా పనిచేస్తుంది. ఒక బంగాళాదుంప పేస్ట్, 1 నిమ్మకాయ రసాన్ని మిక్స్ చేస్తి పేస్ట్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేసి.. 20- 30 నిమిషాలు ఆరనిచ్చి, చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా వారం పాటు చేస్తే.. పాదలపై టాన్ తొలగి.. కాంతివంతంగా మారతాయి.

కాఫీ, కొబ్బరి నూనె..

కాఫీ పొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంపై పేరుకున్న డెడ్ సెల్స్‌ను తొలగిస్తుంది. కాఫీలో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా ఉంటాయి. ఇవి చర్మాన్ని కాంతివంతం చేస్తాయి. కొబ్బరి నూనె చర్మాన్ని తేమనందించి, మెరుపు ఇస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల కాఫీ



పొడిలో, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనె వేసి పేస్ట్‌లా చేయండి. ఈ మిక్స్‌ను పాదాలకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చేతివేళ్లతో సున్నితంగా స్క్రబ్ చేయండి. ఆ తర్వాత గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే పాదాలపై పేరుకున్న టాన్ సులభంగా

చక్కెర, నిమ్మరసం..

నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్‌కు యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. ఈ గుణాలు చర్మాన్ని కాంతివంతంగా మారుస్తాయి. చక్కెర ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. మూడు టేబుల్ స్పూన్ల చక్కెరలో, 1 స్పూన్ నిమ్మరసం వేసి మిక్స్ చేయండి. దీన్ని పాదాలకు అప్లై చేయండి. దీన్ని సుమారు 5 నుంచి 7 నిమిషాల పాటు వృత్తాకారంలో స్క్రబ్ చేయండి. ఆ తర్వాత 10 నిమిషాల పాటు ఆరనిచ్చి.. నీటితో శుభ్రం చేయండి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. కాళ్లు ప్రకాశవంతంగా మెరు-స్తాయి.

## ఈ కూరగాయలు తింటే గ్యాస్ సమస్యలు వస్తాయి..



కడుపు ఉబ్బరం.. ఇది చాలా మందిని వేధించే సమస్య. ఆహారం తిన్న తర్వాత ఈ సమస్య వస్తుంటుంది. ఇది చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఎంతలా అంటే ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. ఛాతీపై బరువుగా ఉంటుంది. ముఖ్యంగా కొన్ని ఫుడ్స్ తీసుకున్న తర్వాత కడుపులో గ్యాస్ ఫామ్ అవుతుంది. అవేంటో తెలుసుకోవాలి. ఈ సమస్యని పోగొట్టేందుకు మెడిసిన్ అవసరం.

న్యూట్రిషనిస్టుల ప్రకారం..

న్యూట్రిషనిస్ట్ లవనీత్ బాత్రా ప్రకారం, ఉల్లిపాయ, వెల్లుల్లి, క్యాబేజీ తింటే వెంటనే గ్యాస్ వస్తుంది. జీర్ణశక్తి బలహీనంగా ఉన్నవారికి ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. గ్యాస్ సమస్య నుండి బయటపడేందుకు ఓ రెసిపీ ఉంది. కానీ, ఏయే ఫుడ్స్ గ్యాస్‌ని ఉత్పత్తి చేస్తాయని తెలుసుకోవడం చాలా ముఖ్యం.

న్యూట్రిషనిస్టుల చెబుతున్నదేంటంటే..

ఉల్లిపాయ వెల్లుల్లి

ఉల్లిపాయ, వెల్లుల్లిలో ఎక్కువ మొత్తంలో ఫ్రక్టాన్లు ఉంటాయి. ఈ మూలకాల్లో కరిగే ఫైబర్స్ ఉంటాయి. ఇవి కడుపులో తీవ్రమైన వాయువుని సృష్టిస్తాయి.

బ్రకోలీ..

క్యాబేజి, బ్రోకలీ, కాలే వంటి కూరగాయల్లో రాఫినోస్ ఉంటుంది. దీనిని బాడీ తేలిగ్గా జీర్ణించుకోలేదు. ఈ కారణంగా ఉబ్బరం ఏర్పడుతుంది. కాబట్టి, వీటిని తినేటప్పుడు కొన్ని చిట్కాలు పాటించాలి.

బీన్స్..

పప్పుధాన్యాలు ఆరోగ్యానికి మంచిది. అయితే, బీన్స్‌లో హై ఫైబర్, ఒలిగోశాకరైడ్స్ ఉంటాయి. కాబట్టి, వీటిని తిన్నప్పుడు ఉబ్బరంగా ఉంటుంది. ఇందులో బాడీలో విచ్ఛిన్నం కానీ చక్కెర పదార్థాలు ఉంటాయి.

పచ్చికూరగాయలు..

చాలా మంది పచ్చి కూరగాయలతో సలాడ్ చేసుకుని తింటారు. వీటిని తినడం వల్ల జీర్ణ సమస్యలు ఎదురవుతాయి. అందుకే వీటిని తిన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏం తినాలి. ఏవి తినకూడదో తెలుసుకోవాలి.

కూల్ డ్రింక్స్

నిజానికి చాలా మంది కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు కూల్ డ్రింక్స్ తాగుతారు. దీని వల్ల గ్యాస్ తగ్గిపోతుందని అనుకుంటారు. కానీ, ఇందులో కార్బన్ డై ఆక్సైడ్ ఉంటుంది. ఇది కడుపులోకి ప్రవేశించినప్పుడు గ్యాస్ట్రిక్ నొప్పికి కారణమవుతుంది. రెగ్యులర్‌గా తీసుకుంటే ఉబ్బరం, త్రేన్పుల సమస్యలు ఎక్కువగా ఉంటాయి.

ఆయుర్వేద ట్రీట్‌మెంట్..

ఆహారం తీసుకున్నాక 30 నిమిషాల తర్వాత సెలెరీ, సోంపు, జీలకర్ర కషాయాలు తీసుకుండి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ధనియాల కషాయం తీసుకోవడం మంచిది.

ఉప్పుని తగ్గించండి.

నెమ్మదిగా, బాగా నమిలి తినండి

పుష్కలంగా నీరు తాగాలి.

AP 4PG 15 02 2025 SATURDAY qxp_Layout 1 14-02-2025 10:24 PM Page 4



# 'స్టార్ హీరోకు మనవరాలిగా చేశా.. ఇప్పుడు హీరోయిన్‌గానా?' స్టార్ బ్యూటీకి



వెండితెర మీద రారాణిగా వెలిగిపోయిన హీరోయిన్లలో శ్రీదేవీ ఒకరు. అందం, అభినయంతో ఆమె ఎంతో మందిని అభిమానులుగా మార్చేసుకొన్నారు. తెలుగు మాత్రమే కాకుండా దక్షిణాదితోపాటు ఉత్తరాదిలో కూడా స్టార్ హీరోయిన్‌గా మారిపోయారు. హిందీ, తమిళం, తెలుగులో ఆమె నటించిన సినిమాలు సంచలన విజయాలు సాధించాయి. అయితే గతంలో మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీదేవీ మాట్లాడుతూ.. రాఘవేంద్రరావుతో ఉన్న అనుబంధాన్ని చెప్పుకొన్నారు. ఆమె చెప్పిన మాటలు మీరే చూడండి..

దర్శకుడు రాఘవేంద్రరావు డైరెక్షన్‌లో పనిచేయడం గ్రేట్ ఎక్స్‌పీరియెన్స్. ఆయన సినిమాలో పనిచేసిన ప్రతీ హీరోయిన్ ఒక డ్రీమ్ గర్ల్ అవుతుంది. మేము చేసిన ప్రతీ సినిమా హిట్.. ప్రతీ పాట హిట్. నేను రాఘవేంద్రరావు కలిసి పనిచేసిన మొదటి సినిమా పదహారేళ్ల వయసు అని తన గత అనుభవాలను శ్రీదేవీ గుర్తు చేసుకొన్నారు.

ఒక రోజు రాఘవేంద్రరావు నా వద్దకు వచ్చారు. ఆయనతో మాట్లాడుతూ.. మీకు ఓ షాకింగ్ న్యూస్ ఇవ్వబోతున్నానని చెప్పాడు. నువ్వు నేను కలిసి మళ్లీ వర్క్ చేయబోతున్నాం అని చెప్పారు. దాంతో అది షాకింగ్ న్యూస్ ఎలా అవుతుంది? మంచి న్యూస్ కదా అని ఆయనను ప్రశ్నించాను. దాంతో లేదు లేదు నువ్వ ఓ పెద్ద హీరోతో కలిసి నటిస్తున్నావు అని చెప్పారు.

అయితే రాఘవేంద్రరావు పెద్ద హీరో అని చెప్పగానే.. నాలో ఆసక్తి పెరిగింది. వెంటనే ఆ పెద్ద హీరో ఎవరో చెప్పండి అని అన్నాను. అయితే కాసేపటికి ఆయన ఎవరో కాదు.. ఎన్టీ రామారావు గారు. ఆయనతో నీవు నటించబోతున్నావని చెప్పారు. దాంతో నేను నిజంగానే షాక్ గురయ్యాను అని శ్రీదేవి చెప్పారు.

అయితే ఎన్టీ రామారావు పక్కన హీరోయిన్‌గా అని చెప్పగానే.. సార్ నేను.. ఇంతకు ముందు నేను ఆయన పక్కన నేను మనవరాలిగా నటించాను. నేను ఎలా హీరోయిన్‌గా చేయగలగుతాను అని అడిగాను. దాంతో మీరు భయపడొద్దు.. నేను ఉన్నాను కదా.. ఎన్టీఆర్‌తో కూడా చెప్పాను. ఆయన కూడా ఒప్పుకొన్నారు. నేను చాలా సంతోషంలో మునిగిపోయాను అని శ్రీదేవీ చెప్పారు. గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో చెప్పిన వీడియో వైరల్ అవుతున్నది.

గతంలో శ్రీదేవీ, ఎన్టీఆర్ కలిసి నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాయి. ఈ సినిమాలు భారీ కలెక్షన్లు వసూలు చేయడంతో సూపర్ హిట్ అందుకొన్నాయి. వారిద్దరి జోడి క్రేజీగా మారింది. వారు నటించిన సినిమాల్లో వారి పాత్రల మధ్య ఉండే కెమిస్ట్రీ అభిమానులను ఆలరించింది. వారిద్దరి కలిసి నటించిన సినిమాల్లోని పాటలు అన్ని వర్గాలను ఆకట్టుకొన్నాయి.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# రాజమౌళి ఆఫర్‌ను రిజెక్ట్ చేసిన స్టార్ హీరోయిన్.. ఆ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే కెరీర్ మరోలా



దర్శక ధీరుడు ఎస్. ఎస్. రాజమౌళి తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనుడు. ఒకప్పుడు తెలుగు సినిమాలు కేవలం సౌత్ వరకే పరిమితం అయ్యేవి. కానీ, రాజమౌళి ఎంట్రీతో తెలుగు సినిమా ఖ్యాతి ఏకంగా పాన్ వరల్డ్ వరకు చేరింది. రాజమౌళి డిక్షనరీలో 'ఫెయిల్యూర్' అనే పదమే లేదంటే అతిశయోక్తి కాదు. ఆయన డైరెక్షన్ లో ఒక్క సినిమాలోనైనా నటించాలని, స్టార్ హీరోయిన్ హీరోలు సైతం సంవత్సరాలకు అది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి దర్శక ధీరుడు రాజమౌళి ఒక క్రేజీ ఆఫర్ ఇస్తే .. ఓ స్టార్ హీరోయిన్ ఆఫర్ ను తిరస్కరించిందట. ఇంతకీ ఆ హీరోయిన్ ఎవరు? ఆఫర్లు రిజెక్ట్ చేయడానికి గల కారణం ఏంటి?

దర్శక ధీరుడు రాజమౌళి.. ఆయన గురించి ఎంత చెప్పినా ఎంత మాట్లాడినా తక్కువే. ఆయన తెలుగు చలనచిత్ర ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేశారు. ఆయన స్టార్ హీరోలనే కాకుండా కమెడియన్లను, చివరికి 'ఈగ 'లాంటి యానిమేషన్ పాత్రలతో కూడా సక్సెస్ అందుకోగల ఘనుడు రాజమౌళి. ఆయన కెరీర్ వరుస హిట్లతో కొనసాగుతోంది. ఆయన దరక్షకత్వం వహించిన ఒక్క సినిమాలోనైనా నటించారని స్టార్ హీరోలు సైతం సంవత్సరాలకు వేచి ఉంటారు. ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సాధించారు. తన కెరీర్లో ఇప్పటివరకు ఫెయిల్యూర్ ఎరగని దర్శకుడుగా రికార్డు క్రియేట్ చేశారు.

ఆయన రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన మగధీర, బాహుబలి 1, బాహుబలి 2 సినిమాలు ఇలాంటి రికార్డులను క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బాక్సాఫీస్ వద్ద ఆయన సినిమాలు కలెక్షన్ల సునామీని సృష్టించి నయా రికార్డులను క్రియేట్ చేశాయనడంతో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలాంటి క్రేజీ అండ్ సక్సెస్ఫుల్ డైరెక్టర్ రాజమౌళి ఆఫర్ ఇస్తే ఓ స్టార్ హీరోయిన్ రిజెక్ట్ చేసిందట. ఆ హీరోయిన్ ఎవరో కాదు టాలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష. దక్షిణాది సినిమాలలో నటించిన ఈ అమ్మడు.. జక్కన్న ఆపరిస్తే రిజెక్ట్ చేసిందట.

వివరాల్లోకి వెళితే రాజమౌళి 2009లో మగధీర సినిమాతో ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. అనంతరం 2010లో కమెడియన్ సునీల్ ను హీరోగా పెట్టి మర్యాద రామన్న అనే సినిమాను తెరకెక్కించారు. అయితే ఈ సినిమాలో హీరోయిన్గా ముందుగా స్టార్ హీరోయిన్ త్రిష ను హీరోయిన్ సెలెక్ట్ చేశారంట. ఆమని ఊహించుకొని కథను డిజైన్ చేయించారంట. కానీ జక్కన్న ఇచ్చిన ఆ క్రేజీ ఆఫర్ ను నటి త్రిష తిరస్కరించిందట. వాస్తవానికి ఆ ఆ సమయంలో త్రిష సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్గా రాణిస్తుంది. ఆ సమయంలో తాను కమెడియన్ పక్కన హీరోయిన్ గా నటిస్తే.. తన కెరీర్ కు అలాగే తన ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని భావించిందట. ఈ మేరకు రాజమౌళి సినిమాను రిజెక్ట్ చేసిందట. దీంతో త్రిష ప్లేస్ లో సలోని హీరోయిన్ గా తీసుకున్నట్లు సమాచారం.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న ఫెర్మార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ చత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహారాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్ట్యూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com